# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 43 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం 13-5 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు


-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## బీఆర్ఎస్,బీజేపీలు రెండు ఒక్కటే

- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

ఖమ్మం, మే 12 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి -మిగతా 2 లో



# ఖబర్దార్ పాక్..
# చీల్చి చెండాడుతాం

### ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం

ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం

- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లు..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే... ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడు దాడులకు సిద్ధమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం

న్యూఢిల్లీ,మే 12 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్ర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో -మిగతా 2 లో



## నేటినుంచి బీజేపీ తిరంగాయాత్ర


- ఆపరేషన్ సిందూర్ విజయం
- ప్రజల్లోకి సైనిక దళాల సామర్థ్యం

న్యూఢిల్లీ,మే 12 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర చేపట్టాలని బిజెపి నిర్ణయించింది. 11 రోజులపాటు ఇది కొనసాగనుంది. ఈ నెల 13 నుంచి అంటే మంగళవారం నుంచే దీనిని చేపట్టబోతున్నారు. -మిగతా 2 లో




# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

### ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడులు



- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది
- డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు,
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్


హైరాబాద్, మే 12 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితర రంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు -మిగతా 2 లో



## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

నిమిషం ఆలస్యం అయినా అనుమతి లేదు

హైదరాబాద్, మే 12 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు -మిగతా 2 లో





# సన్న బియ్యం చాటున నూకలు సరఫరా

- సన్న బియ్యం తీసుకుందామని వెళ్లిన వినియోగదారునికి నూకలు..
- రైస్ మిల్లర్లతో అధికారులు కుమ్మక్కై నూకల దందా
- ఇదేమని డీలర్ ను ప్రశ్నిస్తే వంక సమాధానాలు
- "నీలగిరి ఎక్స్ ప్రెస్" ప్రత్యేక కథనం




హైదరాబాద్,మే 12 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
పేదోడు కూడా ఉన్నోడిలా సన్న బియ్యం బువ్వ తినాలని ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యంలో నూకల కటింగ్ తో కూడిన బియ్యాన్ని రేషన్ దుకాణాలకు సరఫరాతో ఆదిలోనే ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొన్నది. ఎంతో సంతోషంగా సన్న బియ్యం తీసుకుందామని వెళ్లిన వినియోగదారునికి నూకలతో కూడిన బియ్యం అందించడంతో -మిగతా 2 లో




## ప్రమాదంలో శ్రీశైలం డ్యామ్..!
# మరమ్మతులు చేస్తారా..?

- ప్రమాదంలో శ్రీశైలం జలాశయం..
- తెలుగు రాష్ట్రాలకు సాగునీరు, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తిలో కీలకం..
- జల విద్యుత్ ఉత్పత్తిలో సింహభాగం శ్రీశైలం..
- 2009లో ప్రమాదంలో పడిన ప్రాజెక్టు..
- ఇప్పుడైనా రిపేర్లు చేస్తారా?

హైదరాబాద్, అని మే 12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )
శ్రీశైలం జలాశయం.. ఉభయ తెలుగు రాష్ట్రాలకు సాగునీరు, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తిలో చాలా కీలకం. జల విద్యుత్ ఉత్పత్తిలో శ్రీశైలం జలాశయందే సింహభాగం. సుమారు 25 లక్షల ఎకరాలకు సాగునీరు, వేలాది గ్రామాలకు తాగునీరు అందిస్తున్న బహుళార్థక సాధక ప్రాజెక్టు శ్రీశైలం.

-మిగతా 7 లో



# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

(మొదటి తరువాయి)

ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటామిన అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పలహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం÷– చేశాయని అన్నారు. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పుర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷–టస్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు.

# సన్న బియ్యం చాటున నూకలు సరఫరా

(మొదటి తరువాయి)

ఆశ్చర్యపోయిన వినియోగదారుడు ఇదేమని డీలర్ ను ప్రశ్నించగా సివిల్ సప్లై గోదాం నుండి వచ్చిన బియ్యం ఇస్తా అంటున్నారు. ప్రధాన గోదాం నుండి జిల్లాల సివిల్ సప్లై అధికారులు రేషన్ దుకాణాలకు సరఫరా చేసే సమయంలో క్షుణ్ణంగా తనిఖీలు చేసి మంచి బియ్యాన్ని రేషన్ దుకాణాలకు సరఫరా చేయాల్సి ఉంటుంది. కాని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి అందించే బియ్యం లోడును క్షుణ్ణంగా తనిఖీలు చేసినప్పుడు రైస్ మిల్లర్లతో అధికారులు కుమ్మక్కై నూకలతో కూడిన బియ్యానికి ఓకే చెప్పడంతో పరిస్థితి ఇలా దాపురించిందని, నూకల బియ్యాన్ని రేషన్ దుకాణాలకు చేరడం వాటినే వినియోగ దారులకు పంపిణీ చేయడంతో ప్రజల నుండి ప్రభుత్వం విమర్శలను మూటగట్టుకుంటుంది. ఈ సమస్య పై " నీలగిరి ఎక్స్ ప్రెస్ " దినపత్రిక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల రేషన్ షాపులను విసిట్ చేయగా అన్ని రేషన్ షాపుల్లో 40 శాతం కు పైగా నూకలు ఉన్నట్టు తేలింది ఇదేమని ప్రశ్నిస్తే మాకు ఏం సంబంధం లేదని వొచ్చినవి పంపిణీ చేస్తున్నాము అని తెలిపారు. ఇదే విషయంలో లోతుగా ఆరా తీయగా సీఎంఆర్ ధాన్యం తీసుకున్న రైస్ మిల్లర్ రైస్ మిల్లర్లు ధాన్యం మరాడించేప్పుడు 30% నూకలు వచ్చేలా మిషన్ లో జన్నిని (జల్లేడ)వాడ్డం వల్లా కటింగ్ బియ్యం వస్తాయని. ఇది బహిరంగ రహస్యమే అని వీటికి బహిరంగ మార్కెట్లో తక్కువ ధర ఉన్నందున మిల్లు యజమానులు ప్రభుత్వానికి సరఫరా చేస్తుంటారని. ప్రధాన గోదాంకు వెళ్లిన బియ్యం లోడ్ ను ఓకే చెప్పడానికి జిల్లాల సివిల్ సప్లై గోదాం అధికారులను మేనేజ్ చేస్తారని వెల్లడైంది. ప్రభుత్వం అధికారుల పై ఎలాంటి చర్యలు తీసుకుంటుంది ఇప్పటికైనా ప్రజలకు స్వచ్ఛమైన సన్న బియ్యని అందిస్తుందా అని తెలియాల్సి ఉంది.

## సన్న బియ్యం పేరిట నూకలు ఇస్తుండ్రు

**– ప్రభుత్వ పాలన అంటే ఇదేనా**


**– ప్రజలకు అన్యాయం జరిగితే సహించేది లేదు**



ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

నూకలు తినండి అన్న కేంద్ర మంత్రి పియుష్ గొయల్ నాటి మాటలను.. నేడు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నబియ్యం పేరుతో 40 శాతం నూకలు ఇచ్చి ప్రజలకు తినిపిస్తున్నాడని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది ప్రభుత్వం ఇప్పటికీ అయిన చర్యలు తీసుకొని ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యని పంపిణీ చేయాలని లేదంటే ఊరుకోబోమని హెచ్చరించారు.

## సివిల్ సప్లై అధికారుల పనితీరు వల్ల ప్రభుత్వం బంధనం అవుతుంది.



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ( కాంగ్రెస్

సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యం, అవినీతి వల్ల సన్న బియ్యం కాస్త నూకల బియ్యం అయ్యాయని వినియోగదారులు అంటున్నారు. ప్రజలకు సన్న బియ్యం ప్రభుత్వం చెబుతున్న దానికి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వం బదనాం కావాల్సి వస్తుందని, ప్రజలకు ప్రభుత్వం సన్నబియ్యం సరిపరాలో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు సన్న బియ్యం అందించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని విజయవంతం చేయడంలో అధికారులు కృషి చేయాలని కోరుతున్నా.

## సన్న బియ్యంలో అన్ని నూకలే తినలేక పోతున్నాం



గంగాపురం శ్రీవల్లి ( సికింద్రాబాద్)

సికింద్రాబాద్ పట్టణానికి చెందిన గంగాపురం శ్రీవల్లి కార్డ్ హోల్డర్ సన్న బియ్యం వచ్చాయని సంతోషంతో రేషన్ షాపునకు వెళ్లి బియ్యం తీసుకున్నాది. ఈ బియ్యంలో నూకలు ఉండడం గమనించి ఏమని డీలర్ను ప్రశ్నించగా షాప్ లో ఉన్న ప్రతి బస్తాన్ని తనిఖీ చేస్తే ప్రతి బస్తాలో నూకల కలిసిన బియ్యం ఉన్నాయి. అందులో కిలో బియ్యం తీసుకుని జల్లెడ పట్టగా 20 నుంచి 40 గ్రాముల నూకలు కలిసి ఉన్నాయని, బియ్యం అన్నం వండితే ముద్ద అవుతుందని. తినలేక పోతున్నాము అని అన్నారు.

# విద్యార్థినిపై సామూహిక లైంగికదాడి

**నిజాంపేట్ మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఉన్నత విద్యకు అడ్మిషన్ కోసమంటూ స్నేహితున్ని నమ్మి వెంట వచ్చిన విద్యార్థినిపై సామూహిక లైంగిక దాడి చేశారు. మద్యం మత్తులో స్నేహితునితోపాటు అతని మిత్రుడు కలిసి ఆమెపై దారుణానికి ఒడిగట్టారు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జార?ండ్ రాష్ట్రానికి చెందిన యువతి తమిళనాడు చెన్నైలోని లిగం కళాశాలలో బయో మెడికల్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. అదే కళాశాలలో అజరు బీటెక్ చదువుతున్నాడు. ఇరువురికి మంచి స్నేహం ఏర్పడటంతో ఉన్నత విద్య అడ్మిషన్ల కోసం హైదరాబాద్‌కు వెళ్లొద్దామంటూ అజరు ఆమెకు సూచించాడు. అందుకు సమ్మతించిన ఆమె ఈ నెల 3న అజరుతో కలిసి హైదరాబాద్‌కు వచ్చింది. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నిజాంపేట రాజీవ్ గృహకల్పలో నివసించే అజరు మిత్రుడు హరి ఫ్లాట్‌కు ఇరువురు వచ్చారు. 3వ తేదీ రాత్రి ముగ్గురు పార్టీ చేసుకుని మద్యం సేవించారు. అనంతరం మద్యం మత్తులో అజరు తన స్నేహితురాలిపై లైంగికదాడికి ఒడిగట్టాడు.

# బీఆర్ఎస్,బీజేపీలు రెండు ఒక్కటే

(మొదటి తరువాయి)

ప్రస్తావిస్తూ, బీజేపీ–బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు–బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు– చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16–17 కిలోమీటర్ల రి–టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ– రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు–ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

# నేటినుంచి బీజేపీ తిరంగాయాత్ర

(మొదటి తరువాయి)

పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంతో బిజెపి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా తిరంగా యాత్ర పేరిట 11 రోజుల పాటు గ్రామగ్రామాన యాత్ర చేపట్టనుంది. మే 13న ప్రారంభం కానున్న ఈ తిరంగా యాత్ర ఈ నెల 23వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ, సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఈ యాత్రా ప్రచారం కొనసాగనుంది. తిరంగా యాత్ర నిర్వహణపై చర్చించేందుకు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు పలువురు పార్టీ అగ్రనేతలు ఆదివారం సమావేశమయ్యారు. తాజాగా సోమవారం కూడా తరుణ్ చుగ్, వినోద్ తావ్డే, దుశ్యంత్ గౌతమ్‌లతో సమావేశమైన నడ్డా తుది కసరత్తు పూర్తి చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం విజయవంతంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో చేపట్టబోయే ఈ ప్రచారంలో సమాజంలోని పలువురు ప్రముఖులతో పాటు ప్రజలను సమీకరించనున్నట్లు భాజపా నేతలు తెలిపారు. ఈ యాత్రలో పలువురు కేంద్రమంత్రులు, భాజపా నేతలు, కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ప్రధానంగా సైనిక బలగాల సామర్థ్యాన్ని ప్రజలకు వివరించడంతో పాటు, పాక్ దుర్నీతిని ఎండగట్టేలా యాత్ర సాగనుంది.

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

(మొదటి తరువాయి)

కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ– దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

(మొదటి తరువాయి)

చేసుకున్నట్లు– పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్, సెంటర్ తెలుసుకోవచ్చని అన్నారు.

## 2025 మే 13, మంగళవారం తెలుగు పంచాంగం



మాసం - పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
ప్రతిపద: మే 12, రాత్రి 10:25 నుండి మే 14, అర్ధరాత్రి 12:36 వరకు
నక్షత్రం
విశాఖ: మే 12, ఉదయం 6:17 నుండి మే 13, ఉదయం 9:09 వరకు
అనూరాధ: మే 13, ఉదయం 9:09 నుండి మే 14, మధ్యాహ్నం 11:47 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:48
సూర్యాస్తమయం: సాయంత్రం 6:36
చంద్రోదయం -చంద్రాస్తమయం
చంద్రోదయం: సాయంత్రం 6:29
చంద్రాస్తమయం: రోజు తెల్లవారుజామున 5:28
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:15 - 5:00
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:46 - 12:38
అమృతకాలం: తెల్లవారుజామున 12:14 - 2:01
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 3:24 - 5:00
యమగండం: ఉదయం 9:00 - 10:36
దుర్ముహూర్తం: ఉదయం 8:22 - 9:13, రాత్రి 11:05 - 11:49
వర్జ్యం: మధ్యాహ్నం 1:35 - 3:22

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆమనగల్లు, మే 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, పి ఆర్ ఓ పాషా తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు రేషన్ కార్డు తీసుకుని రావాలని క్లబ్ పిఆర్ఓ పాషా కోరారు.

## ఆమనగల్లు సి.హెచ్.సి లో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**ఆమనగల్లు, మే 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని వైద్యాధికారుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సిహెచ్ సి సూపరింటెండెంట్ నాగరాజు, డ్రాయింగ్ ఆఫీసర్ మంజూలాదేవి ఆధ్వర్యంలో నర్సింగ్ సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏఎన్ఎం లు, స్టాఫ్ నర్సులు, హెడ్ నర్సులను శాలువాలతో సత్కరించి,ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది యేసుమని, హెప్సిబా సునీత, రత్నజ్యోతి, గాయత్రి, అలివేలు, నాగేశ్వరి, వీనా, నీరజ, భారతమ్మ, తిరుపతి రెడ్డి, చంద్రశేఖర్, రవి కుమార్, వేణు, శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లు ప్రారంభం



**ఆమనగల్, మే 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మున్సిపల్ పరిధిలోని విటాయిపల్లి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ నాయక్ సురేశ్ పర్వతాలు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వరరెడ్డి వెంకట్రెడ్ రవీందర్ నాయక్ సుదాకరరెడ్డి కృష్ణ జంగయ్య లక్ష్మారెడ్డి దావీద్ ఉన్నారు.

# వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.





- ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారు.
- అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు
- అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి రైతుల ధాన్యం కొనగోలుపై లేదు..
- గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదు.
- కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు
- ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 3 కేజిల వడ్లు కట్ చేస్తున్నారు...
- అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి..
- ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది
- పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి..
- రేవంత్ రెడ్డి 44 సార్లు డిల్లీ వెళ్ళి ఏం సాధించారు..
- మంత్రులు గాలిమోటర్ల ప్రయాణాలు తప్ప ఏం లేదు.
- అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు
- పిఏ పల్లి ఘణపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన నల్లగొండ జిల్లా

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్





**దేవరకొండ, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పిఏ పల్లి ఘణపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారు అని ఆయన తెలిపారు.ములుగే నక్కపై తాటి పండు పడ్డట్టు రైతు పరిస్తితి ఉంది అని ఆయన అన్నారు.అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు అని అన్నారు.అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి రైతుల ధాన్యం కొనగోలుపై లేదు అని ఆయన అన్నారు.గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు.కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 3 కేజిల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు.అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి అని సూచించారు ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది అని అన్నారు.పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి అని కోరారు రేవంత్ రెడ్డి 44 సార్లు డిల్లీ వెళ్ళి ఏం సాధించారు అని ఆయన ప్రశ్నించారు.మంత్రులు గాలిమోటర్ల ప్రయాణాలు తప్ప ఏం లేదు అని ఆయన అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన 7గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేలుగురి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నర్సింహ, మద సుధాకర్ గౌడ్,ఎర్ర యాదగిరి,రయినబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, వంగాల కృష్ణా రెడ్డి, గోలి గిరి, నిమ్మల విష్ణువర్ధన్ రెడ్డి,కర్నాటి రవి,ప్రదీప్, శివ,తదితరులు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసం అర్హులందరికీ లబ్ధి చేకూరా




**కరీంనగర్, మే 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించేందుకు రూపుదిద్దుకుంది. ప్రతి అర్హుడికి ఎటువంటి షరతులు లేకుండా ఈ పథకం వర్తింప చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు విజ్ఞప్తి చేస్తున్నామని బొడ్ల శ్రీరాములు తెలిపారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో,ఈ పథకానికి తగినంత బడ్జెట్ కేటాయిస్తే చాలామంది యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు ఆర్థిక సహాయం అందించనున్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక మద్దతును ప్రభుత్వం అందించనుంది.దీనికోసం 6 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది.

## కరీంనగర్ డంపింగ్ యార్డ్ కాలుష్య సమస్యకు పరిష్కారం అవసరం



**కరీంనగర్, మే 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందాల్సిన పరిస్థితిలో,డంపింగ్ యార్డ్ పొగతో కాలుష్య సమస్య తీవ్రంగా పెరుగుతోంది.ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చే రోజు ఎప్పుడు వస్తుందనే ప్రశ్న ఇప్పుడు ముందుకొచ్చింది. హనుమాన్ నగర్ డంపింగ్ యార్డ్ నుంచి రాత్రివేళ పొగ వ్యాపించి,కమాన్ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంటోంది.పిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గణేష్ నగర్ బైపాస్ రోడ్డు, స్టేడియం ప్రాంతం పొగతో నిండిపోతుంది. డంపింగ్ యార్డ్ వల్ల కలిగే తీవ్ర ఆరోగ్య సమస్యలను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది.డంపింగ్ యార్డ్ తరలింపు లేదా శుద్ధి చర్యలు చేపట్టాలని ప్రభావిత ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని దేవిశెట్టి నవీన్ కుమార్ అన్నారు.

## కౌలు రైతును ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు



**మంచాల, మే 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సలీగుట్ట తండాకు చెందిన కౌలు రైతు మేగవత్ పకీరా నాయక్ కు 50 వేల రూపాయల విలువైన గడ్డి వాము గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టడం రైతు కుటుంబాన్ని తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టింది. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జంగయ్య గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు శివ శంకర్ గౌడ్,సత్యనారాయణ,దండేటికర్ రాంచంద్రం,గణేష్ నాయక్,లక్కు నాయక్,శివ గౌడ్ తదితరులు రైతును పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దండేటికర్ మహేందర్ తన పరిమితుల్లో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి రైతు కుటుంబానికి భరోసా కల్పించారు. రైతుల నష్టాన్ని తగ్గించేందుకు, కుటుంబానికి మద్దతుగా నిలవడానికి నాయకులు స్పందించడం, రైతు సమాజానికి ఎంతో ప్రోత్సాహకరంగా మారింది.

## నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కి ఆమనగల్ బార్ అసోసియేషన్ ఘన సన్మానం



**ఆమనగల్, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జమీల్,ఆమనగల్ బార్ అసోసియేషన్ కోశాధికారి కొప్పు కృష్ణ,న్యాయవాదులు ఆంజనేయులు, శ్రీనివాస్, శిరీష్, శ్రీశైలం, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.

అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.

ఈమెయిల్: neelagiriexpress@gmail.com


సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## కొనోకార్పస్ చెట్లను తొలగించాలి

**- మణివర్ధన్**



**మనోహరబాద్, మే 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరబాద్ మండలంలో ఉన్నటువంటి కొనోకార్పస్ చెట్లను తొలగించాలని ఎంపిడిఓ కృష్ణమూర్తి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువకుడు మణివర్ధన్ మాట్లాడుతూ కొనొకార్పస్ అనే చెట్లు చాలా ప్రమాదకరం, వాటి వలన ఎలాంటి ప్రయోజనాలు లేవు కానీ ప్రమాదము మాత్రం ఉంది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్ గారు కూడా ఈ కొనోకార్పస్ చెట్లను తొలగించాలని ప్రభుత్వానికి తెలియజేశారు. కానీ ఇప్పటి వరకు కొన్ని గ్రామాల్లో వాటిని తొలగించలేదు అని అన్నారు. వెంటనే ఆ చెట్లను తొలగించి ప్రజలను కాపాడాలని కోరారు.

# రైతు చట్టాలపై అవగాహన సదస్సు

**వనపర్తి,మే 12( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి.రజని ఆదేశానుసారం... గోపాల్ పేట మండల కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సులో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్.రఘు రైతులకు చట్టలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టబోతుందని, అందులో భాగంగా వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని భూభారతి చట్టాన్ని ప్రారంభించారని అన్నారు.ఈ చట్టం ప్రకారం భూ రికార్డుల పరిశీలన కొనసాగిస్తున్నారని,భూభారతి చట్టం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు.ధరణిలో ఉన్న లోపాలను సరిచేస్తూ రికార్డులో తప్పులను సవరణ చేస్తూ వారసత్వంగా వచ్చిన భూములకు విచారణ చేసే ముందు నిర్ణీత కాలంలో 30 రోజులలో విచారణ పూర్తి చేసి పాసు పుస్తకం జారీ చేస్తారని అన్నారు.నిర్ణీత గడువు లోపల విచారణ పూర్తి చేయకపోతే ఆటో




మెటిక్ గా మ్యుటేషన్ పూర్తి అవుతుందని, కొత్త భూభారతి పాస్ పుస్తకంలో భూమిపటం ముద్రించి రైతులకు అందజేస్తారన్నారు. అలాగే భూధార్ కార్డుతో పాటు ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఇస్తారు చేస్తారని,వీటిపై ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే రెండంచెల ఆపిల్ వ్యవస్థను ఈ చట్ట ప్రకారం ఆర్డిఓ,జిల్లా కలెక్టర్ కి అధికారం ఇచ్చారన్నారు. ఈ చట్ట ప్రకారం వ్యవసాయ భూములతో పాటు ఇంటి స్థలాలకు హక్కుల రికార్డు ను సరిచేసి ఇస్తారని,ఈ చట్టంలో సాదా బై నామలకు పరిష్కార మార్గాలు చూపిస్తుందన్నారు.అలాగే సెక్షన్ 15(8) రూల్ 16-ప్రకారం రైతులు ఉచిత న్యాయ సాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఉచిత న్యాయం పొందవచ్చుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోపాల్ పేట రెవేన్యూ తహసీల్దార్ పాండు నాయక్,ఎం.ఆర్.ఐ యాదయ్య, శేషయ్య, శ్రీదేవి, రెవెన్యూ సిబ్బంది మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.

# ఆధునిక టెక్నాలజీలతో రైతుకు అండగా ప్రభుత్వం ఉంటుంది

**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి**

**వనపర్తి,మే 12( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
రైతులతో మమేకం కావడానికి ,క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.సోమవారం గోపాలపేట మండలం మున్ననూర్ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టరు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక పనిముట్ల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. కూలీల కొరత ఇబ్బందులతో పాటు శ్రమ ,పెట్టుబడితగ్గించడంలో ఆధునిక పనిముట్లు, యంత్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.నాటడం, కలుపు తీయడం ,మందుల పిచికారి, ఎరువులు అందించడం, నీటిపారుదల, రవాణా, పంట కోతలు, నూర్పిడి వంటి ముఖ్యమైనపనుల్లో కొత్తగా మార్కెట్లోకి వస్తున్న వివిధ పనిముట్ల ,యంత్రాలను రైతులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదలైన మొదటి వర్షాకాలం పంట కాలంలో మునుపెన్నడు లేని విధంగా 66 లక్షల ఎకరాలలో 153 లక్షల టన్నుల ధాన్యాన్ని పండించగలిగినామని అన్నారు.పండించిన



వరి ధాన్యాన్ని తెలంగాణ ప్రభుత్వమే కొన్నదని అందులో సన్న వడ్లకు 500 బోనస్ కూడా ఇచ్చిందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఒక వ్యవసాయ రంగం పై మాత్రమే 54 వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టిందని అన్నారు.ప్రజా ప్రభుత్వం రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అందులో భాగమే రెండు లక్షల రుణమాఫీని 21 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ చేశామని అన్నారు.వ్యవసాయ పనిముట్లు, యంత్రాలపై గత కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీలపై యంత్రాలను రైతులకు అందించేవారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో ఖర్చులు తగ్గుదల ,సమయం ఆదా, వేగవంతంగా పనులు పూర్తి కావడం ,సాగు విస్తీర్ణం పెరుగుదల, ఉత్పాదక సామర్థ్యం పెరుగుదల వంటి అంశాలలో సాధిస్తున్న ప్రగతి గూర్చి మా రైతులకు అండగా ఉండాలని కోరడం జరిగింది.నేడు మార్కెట్లో సేంద్రీయ పంటలకు మంచి డిమాండ్ ఉంది. కాబట్టి రైతులు ఎక్కువగా సేంద్రియ వ్యవసాయానికి మొగ్గు చూపాలని కోరడం జరిగింది.రైతులు వరి పంటనే పండించకుండా వివిధ రకాల పంటలు పండించి మంచి లాభాలు పొందాలని అన్నారు.రైతులు అత్యాధునిక వ్యవసాయ పనిముట్లను వాడి లాభదాయకంగా లబ్ధి పొందాలని సూచించారు.విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి శాలువలు కప్పి సన్మానించడం జరిగింది. వ్యవసాయంలో రసాయనిక ఎరువులను తగ్గించి పంటలను ఏ విధంగా పండించాలే అనే అంశంపై రైతులకు శాస్త్రవేత్తలు విన్నవించారు.కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు , గోపాలపేట సింగల్ విండో అధ్యక్షుడు రఘు,గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్, గ్రామ రైతులు, దీరమల్ యాదవ్ , గోవర్ధన్ రెడ్డి, సత్యం, రాములు, రమేష్ , అంజి,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆకట్టుకుంటున్న ఉమ్మడి జిల్లా చదరంగం పోటీలు

**- యువ క్రీడాకారుల ప్రతిభకు వేదిక**





**కరీంనగర్, మే 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జ్యోతి నగర్ జీనియస్ చెస్ అకాడమీలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ మరియు అండర్-15 విభాగం చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. దాదాపు 100 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ రమణ మూర్తి మాట్లాడుతూ, చదరంగం మేధాశక్తిని పెంపొందించి, ఏకాగ్రతను పెంచుతుంది అని పేర్కొన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ, చదరంగం క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహించాం అని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతులతో పాటు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వెంకట్,జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్,సృజన్ కుమార్,తాటిపల్లి సతీష్ బాబు,చీఫ్ ఆర్బిటర్ అరుణ్,ఆర్బిటర్స్ రేవిక్,నితిన్,ప్రభుచంద్ర వరుణ్,అభిరామ్,శ్రీ నిజ,స్వాతి,చదరంగం క్రీడాకారులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కళ్యాణం



**వనపర్తి,మే 12 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
వనపర్తి పట్టణంలోలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం కన్నుల పండుగగా భక్తులు నిర్వహించారు. పట్టణంలోని శంకర్ గంజిలోగల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నందు సోమవారం రోజు కళ్యాణం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా కమిటీ సభ్యులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతి అధ్యక్షుడు కుటుంబ సభ్యులతో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు నుండి స్వామి వారి కల్యాణ ఎంతో రంగరంగా వైభవంగా జరుపుతున్న భక్త బృందమునకు స్వామివారి అనుగ్రహం ఉంటుందని ఆయన అన్నారు.కల్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పురోహితులు బృహస్పతి శర్మ లీలానాథ్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనులను పర్యవేక్షించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,మే 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన నిధులతో నిర్మితమైన భగీరథ ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దాహార్తి తీర్చడానికి ముందస్తు చూపుతో ముందుచూపుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఓవర్ ట్యాంకులు నిర్మిస్తే ఇప్పటికే నిర్మాణం పూర్తైనప్పటికీ ఇప్పటివరకు ప్రజలకు తాగునీటి సరఫరా ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, గుర్రం సాయి కిరణ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సమైక్య జ్యోతి అశోక్, మరియు పలు అధికారులు గుర్రం గూడా గ్రామానికి చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ బీరప్పస్వామి, కమరాతిదేవి కళ్యాణమహోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం మే 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల పరిధిలోని కొలనుకూడా గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి కమరాతి దేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరప్ప స్వామి మరియు కమరాతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులమధ్య ఆధ్యాత్మిక శాంతిని పంచుకున్నారు. అనంతరం మహోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈవిధమైన సంప్రదాయ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, సాంస్కృతిక విలువలను నిలుపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ,స్థానిక మాజీ సర్పంచ్ గీతేశ్వరి గణేష్ ,బీరప్ప,మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్,సీనియర్ నాయకులు లక్ష్మీనర్సింహ రెడ్డి,కాకి దశరథ,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాస్కు బాబు ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి, డైరెక్టర్ పొట్టి ఆనంద్,దేవీలాల్ నాయక్,సామ మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి ,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, మస్కు మహేష్,గణేష్ గౌడ్,శంకరి తిరుపుతయ్య,రవీందర్ ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# కరాచీ పేరు మార్పు కోసం బేకరీపై బీజేపీ దాడి

- శంషాబాద్‌లో ఘటన.. కేసు నమోదు
- కరాచీ బేకరీపై దాడి హేయం: మంత్రి సీతక్క




**శంషాబాద్,మే 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల బేకరీకి గల కరాచీ పేరు మార్చాలని కోరుతూ ఆ బేకరీపై బీజేపీ నేతలు దాడి చేసిన ఘటన రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ పోలీసస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం పాకిస్తాన్‌లోని కరాచీ పట్టణం పేరుతో మనదేశంలో బేకరీ ఉండకూడదని శనివారం కొందరు బీజేపీ నాయకులు ఆ బేకరీపై దాడి చేశారు. దాని పేరు మార్చాలని డిమాండ్ చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్తాన్ ముర్దాబాద్, భారత్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బీజేపీ నేతలను సముదాయించి.. బేకరీ పేరు కనబడకుండా నల్లని బట్ట కప్పడంతో సమస్య సద్దుమణిగింది. బేకరీ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

**రాజకీయ లబ్ధి కోసం విద్వేషాలు రెచ్చగొట్టొద్దు: మంత్రి సీతక్క**

కరాచీ బేకరీపై బీజేపీ నేతలు దాడి చేయడం హేయమైన చర్య అని మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం విద్వేషాలు రెచ్చగొట్టడం తగదని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశ విభజన సమయంలో హిందువులైన కరంచంద్ కుటుంబం హైదరాబాద్‌కు వచ్చి స్థిర పడటంతోపాటు కరాచీ బేకరీ స్థాపించారని తెలిపారు. ఈ దేశ బిడ్డలదే కరాచీ బేకరీ అని స్పష్టంచేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సొంత రాష్ట్రం గుజరాత్‌తోపాటు పలు రాష్ట్రాల్లో వ్యాపా రం నిర్వహిస్తున్న కరాచీ బేకరీపై బీజేపీ నేతల దాడి సరికాదన్నారు. కరాచీ బేకరీకి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని సీతక్క వెల్లడించారు.

# క్రికెటర్ ఎర్ర పవన్ అకాల మరణం

జిల్లావ్యాప్తంగా విషాదం



**శంషాబాద్, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన పాపారాయుడు అలియాస్ ఎర్ర పవన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. పవన్ గొల్లపల్లి గ్రామంలోని తన బావ ఇంటికి వెళ్లిన సందర్భంగా,రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా,బైక్ ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. శంషాబాద్ ఆసుపత్రికి తరలించినప్పటికీ,అక్కడ చికిత్స అందించలేమని చెప్పడంతో గచ్చిబౌలి నానకరం స్టార్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు.పదవ తారీకు మధ్యాహ్నం బ్రెయిన్ సర్జరీ చేసినప్పటికీ, సాయంత్రం 4:55 గంటలకు పవన్ మరణించినట్లు డాక్టర్లు ప్రకటించారు. పవన్ క్రికెట్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన యువ క్రీడాకారుడు.జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో క్రికెట్ లో ప్రముఖంగా ఎదగాలని కలలు కన్న పవన్ అకాల మరణం అందరినీ శోకసంద్రంలో ముంచింది. దశదినకర్మ మే 14 బుధవారం ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నారు. మృతుడు జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కి స్వయాన మేనల్లుడు.


# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఎస్సై మాధవ రెడ్డి..



**కల్వకుర్తి, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి పట్టణంలో సోమవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జెఎఫ్సిఎం కోర్టు మెజిస్ట్రేట్ కావ్య ఇద్దరికీ జైలు శిక్ష విధించారని ఎస్సై తెలిపారు కల్వకుర్తి మున్సిపల్ తిమ్మరాసిపల్లి కి చెందిన బోడ నరేందర్,వంగూర్ మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన బైకాడి నాగార్జునకు నాలుగు రోజుల జైలు శిక్ష,ఒక్కొక్కరికి 100/- రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్సై తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని,మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ం

# ఏసీబీ కి పట్టుబడ్డ డీఎస్పీ ,సీఐ


Press Note No. 74 Date: 12.05.2025

DSP, SURYAPET SUB-DIVISION AND INSPECTOR, SURYAPET TOWN P.S. IN ACB NET

On 12.05.2025 Sri K. Partha sarathi, DSP Suryapet Sub Division and Sri P. Veera Ragahvaulu, Inspector of Police, Suryapet Town P.S were arrested by ACB, Nalgonda Unit as they demanded initially **Rs 25 Lakhs** as bribe from the complainant and later on the request of the complainant reduced it to **Rs 16 lakhs** for showing official favour i.e. "to issue notice and to avoid arrest of the complainant in Cr.No 166/2025 of Suryapet II Town Police Station, and to allow the complainant to run his scanning centre smoothly". The Accused Officers thereby performed their public duty improperly and dishonestly.

Sri K. Parthasarathi, DSP, Suryapet Sub- Division and Sri P. Veera Ragahvaulu, Inspector of Police, Suryapet Town P.S. are being produced before the Hon'ble II Addl. Judge for SPE and ACB cases, Court at Nampally, Hyderabad. The Case is under investigation.

CALL PHONE NUMBER 1064 (TOLL FREE NUMBER)

In case of demand of bribe by any public servant, the public are requested to contact Toll Free Number of A.C.B, i.e. 1064 for taking action as per law. ACB, Telangana can also be contacted through social media platforms WhatsApp (9440446106), Facebook (Telangana ACB), X/formerly Twitter(@TelanganaACB). The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-Corruption Bureau,
T.G., Hyderabad



**సూర్యాపేట, మే 12 నీలగిరి ఎక్స్ ప్రెస్** సూర్యాపేట డీఎస్పీ కార్యాలయం పై ఏసీబీ అధికారుల దాడి డీఎస్పీ పార్థసారథి,సీఐ రాఘవులు పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో పట్టు పడ్డారు ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓ స్కానింగ్ ను సీజ్ చేసిన వైద్యాధికారులు.. సదరు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు కాకుండా రూ 25 లక్షలు డిమాండ్ చేశారని డీఎస్పీ,సీఐ లపై ఆరోపణలు వచ్చాయి. లంచం డిమాండ్ కు సంబంధించిన ఆదారాలు ఏసీబీ అధికారులకు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు అందించారు.6 లక్షలు రూపాయలు చెల్లింపులు ఐనట్టు ఆదారాలు రుజువు కావడంతో డీఎస్పీ పార్థసారథి,సీఐ రాఘవులు పై కేసు నమోదుచేశారు డీఎస్పీ,సీఐ లను ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలియజేశారు.

# లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**యాదాద్రి,మే 12 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిర్రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సోమవారం స్వామివారి కొండపైకి చేరుకున్న ఆయన స్వయంభూ పంచనారసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# రామేశ్వరంలో బుద్ధ పూర్ణిమ సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**ఫరూక్ నగర్, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం రామేశ్వరంలో ప్రతి పౌర్ణమి సందర్భంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో,ఈ రోజు బుద్ధ పూర్ణిమ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గందె సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రోజు అన్నదాత హన్మారి మురళి గుప్తా భక్తులకు అన్నదానం అందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త నీల రవీందర్, గాజవాడ యశ్వంత్ రాజ్, శివ కరుణాకర్, రేచింతల రవికుమార్, గుండ్ల ప్రకాష్, కల్వ అశోక్, నీల శ్రీ వర్ధన్, పోలా బాలరాజ్, హన్మారి మోహన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కొందుర్గ్, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : కొందుర్గ్ మండలంలోని అగిర్యాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తో రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి రద్దు చేసి భూభారతితో అర్హులైన రైతులకు భూములపై హక్కులు కల్పిస్తున్నట్లుగా తెలిపారు. రెవెన్యూ సదస్సు లో భూ సమస్య ఉంటే దరఖాస్తులు సమర్పించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, కొందూర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీటీసీలు అంజి రెడ్డి,మల్లేష్ గౌడ్, నాయకులు సీతారాం , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్ లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

-29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి
- మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలీ
-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్



**షాద్ నగర్, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మే 20న జరిగే సార్వత్రిక సమ్మె గోడ పోస్టర్లను నేడు షాద్నగర్ బస్టాండు కూడలిలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం శ్రీను ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ విడుదల కార్యక్రమానికి పర్వతాలు ముఖ్యఅతిథిగా విచ్చేసి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లోకి మార్చి కార్మికులకు హక్కులు లేకుండా చేయడానికి నిరసిస్తూ మే 20న సార్వత్రిక సమ్మెను అఖిల భారత కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ సమ్మెలో కార్మికులు విస్తృతంగా పాల్గొని కోల్పోయిన చట్టాలను తిరిగి పొందడానికి జరిగే పోరాటంలో కార్మిక వర్గం విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఇతర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయిందని,ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆయన విమర్శించారు. అధిక ధరలు ఉద్యోగ భద్రత లేకపోవడం చాలీచాలని జీతాలు కార్మికుల తీవ్రంగా కలచివేస్తుందని ఆయన అన్నారు ఇలాంటి పరిస్థితుల్లో జరిగే సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి లింగం,నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య ,కేశంపేట మండల కార్యదర్శి ఎం గోవిందు ,ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభానికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ముఖ్యమంత్రి పర్యటనకు భారీ ఏర్పాట్లు



**అచ్చంపేట, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: తెలంగాణ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కొత్త దిశను సృష్టించే లక్ష్యంగా ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో ప్రారంభించనుంది. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనుండగా, అచ్చంపేటలో భారీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్,డీఎఫ్ఓ,ఐటిడీఏ ఓపీఏ రోహిత్ గోపిడి,డీఎస్పీ శ్రీనివాసులు,ఐకెపి అధికారులు,మహిళా సంఘాలు,సిఐలు, ఎస్ఐలు,రెవెన్యూ, ఐటిడీఏ ఉన్నతాధికారులు సమావేశమై సభ ఏర్పాట్లను పరిశీలించారు. పిఎసి మెంబర్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధికారులతో సమీక్ష నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావాలని సూచించారు. అధికారులందరూ సమగ్ర ప్రణాళికతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబిఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ అనురాధ, అనూష,ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ జలంధర్ రెడ్డి,నామినేట్ చైర్మన్‌లు,గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత,మల్లేష్,తాలూకా ఎస్సి సెల్ అధ్యక్షుడు రాజగోపాల్,అమ్రాబాద్ మండల అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ లీగల్ అడ్వైజర్ శత్రు నాయక్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# సంజీవని వనాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే సబితా

-గుర్రంగూడలో వనంలో నెలకొన్న సమస్యలపై అధికారులతో సమీక్ష
-సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన నరేష్ దండును అభినందించిన ఎమ్మెల్యే



**బడంగ్ పేట, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో అభివృద్ధి చేసిన సంజీవని వనం ప్రజల ఆరోగ్యానికి, విహారానికి ఓ శ్వాసగా నిలవాలి. కానీ అక్కడ నెలకొన్న సమస్యలు వనాన్ని వదిలి వెళ్లేలా చేస్తున్న నేపథ్యంలో, సామాజిక బాధ్యతను గుర్తించిన యువ కార్యకర్త నరేష్ దండు అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందన లేకపోవడంతో నేరుగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. దీంతో ఆమె సోమవారం ఉదయం సంజీవని వనాన్ని ఆకస్మికంగా సందర్శించారు. వనంలోని పారిశుద్ధ్యం, పార్క్ నిర్వహణ, శౌచాలయాల పరిస్థితి, తాగునీటి లభ్యతపై అధికారులతో చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను స్వయంగా పరిశీలించిన ఆమె, "ఇక్కడి పరిస్థితి ఇంత దయనీయంగా ఎలా ఉంది?" అంటూ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకొని సమస్యల్ని పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ దండును ఎమ్మెల్యే ప్రశంసించారు. "సామాజిక అంశాల్లో చురుకుగా పాల్గొని, సమస్యలను పట్టించుకునే యువత అవసరం ఉన్న సమయం ఇదే" అంటూ ఆమె అభినందించారు.



నరేష్ దండును

స్థానికంగా నివసిస్తున్న వయోజనులు, సీనియర్ సిటిజన్లు కూడా నరేష్ చేసిన ఈ శ్రమను హర్షించారు.

# సిపిఐ జిల్లా సమితి సమావేశం

-ప్రజా సంక్షేమంపై చర్చ

**కల్వకుర్తి, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి టీఎన్జీవోస్ భవన్ లో సిపిఐ జిల్లా సమితి సమావేశం సోమవారం ఉదయం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బాల నరసింహ ముఖ్య అతిథిగా హాజరై ప్రజా సంక్షేమానికి సంబంధించి కీలక అంశాలనుప్రస్తావించారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు అందించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఎంతమందికి ఇండ్లు మంజూరయ్యాయో, గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై లిస్టు చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసిన ప్రతి నిరుపేద యువకుడికి,సివిల్ స్కోర్ పరిమితులు లేకుండా లోన్లు మంజూరు చేయాలని కోరారు. ఆగస్టు మొదటి వారంలో సిపిఐ జిల్లా మూడవ మాసభలు కల్వకుర్తి పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఫయజ్, కేశవులు గౌడ్, ఈర్ల వెంకటయ్య, ఈర్ల, చంద్రమౌళి, ఇందిరా, వి జెయుడు నరసింహ, శంకర్ గౌడ్, డాక్టర్ శ్రీనివాస్, పులిజాల పరుశురాం, బాలమురళి, తుమ్మల శివుడు, శివశంకర్, గడ్డం శీను, లక్ష్మీపతి, బిజ్జ శ్రీనివాస్, కిరణ్ బొల్లెందుల శ్రీనివాస్, మర్యాద వెంకటయ్య, మధు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం




**కల్వకుర్తి, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో నర్సింగ్ కేర్ వ్యవస్థను స్థాపించడానికి మూల కారణమైన నైటింగేల్ ఫ్లోరెన్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి జన్మదినం సందర్భంగా జరుపుకునే ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని గుర్తు చేస్తూ,కొవ్వొత్తులతో వైద్య బృందం ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ శివరాం మాట్లాడుతూ ప్రపంచ వైద్య వ్యవస్థలోనే అత్యంత ప్రావీణ్యత కనబరిచే నర్సింగ్ ఆఫీసర్స్,ఇప్పటికీ ఇంత మొత్తంలో ఉండటానికి కారణం నైటింగేల్ ఫ్లోరెన్స్ అని,వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పగలు,రాత్రి అని తేడా లేకుండా నిరంతరం వైద్య వ్యవస్థలో గర్భిణీలకు కాన్పులు చేస్తూ,వైద్యులు సూచించిన ట్రీట్మెంట్ సకాలంలో ఇస్తూ,ఆపరేషన్ అయినవారికి,గాయపడిన వారికి ఇన్ఫెక్షన్ రాకుండా డ్రెస్సింగ్ పనులు చేస్తూ ఆసుపత్రిలో కీలకమైన పాత్ర నర్సులు పోషిస్తున్నారని తెలిపారు .ఈ సందర్భంగా నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మ శిరోమణి మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బందులను పని మనుషులుగా కాకుండా నర్సింగ్ ఆఫీసర్ లుగా గుర్తించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.. కార్యక్రమంలో డాక్టర్ యశోద, డాక్టర్ విష్ణు,డాక్టర్ పాండురంగ, డాక్టర్ స్వప్న,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ బాలమణి,జాయ్ మెర్సీ, సునీత,నర్సింగ్ ఆఫీసర్ లు,ఫార్మసిస్ట్ మైకేల్ మనోహర్ ల్యాబ్ సిబ్బంది భారతి,రహీం,రఘు ఆరోగ్య మిత్ర బృందం,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ

- రైతుల శ్రేయస్సే లక్ష్యం



**పాలకుర్తి, మే 12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సోమవారం కొడకండ్లలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్న దృక్కోణంతో, కొనుగోలు ప్రక్రియను స్వయంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు రైతులు తెలిపిన వివరాలతో ఎమ్మెల్యే మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడారు ఈ తనిఖీకి ముందుగా, పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ఎమ్మెల్యే అందజేశారు. యువతలో విద్యా ప్రాధాన్యతను పెంపొందించేందుకు ఇది ఒక ప్రోత్సాహక చర్యగా పేర్కొన్నారు. అనంతరం ఆకస్మికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అందరిని ఆశ్చర్యపరిచారు తనిఖీ అనంతరం మార్కెటింగ్ జిల్లా అధికారి, జిల్లా కలెక్టర్, మొంద్రాయి. కోల్కొండ ఏడునూతుల మిల్లర్స్ యజమానులతో ఫోన్ లో మాట్లాడి ధాన్యం కొనుగోలులో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. తప్పులు వెలుగులోకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధారా సురేష్ నాయక్ ఎమ్మెల్యే వెంట ఉన్నారు ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించగా, రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# భీమారం బంద్ విజయవంతం.

**మంచిర్యాల జిల్లా, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భీమారం లో భారత్ పాక్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళిగా ఈరోజు స్వచ్ఛందంగా బంద్ ప్రకటించారు. వర్తక వ్యాపారులందరూ స్వచ్ఛందంగా బందుకు సంపూర్ణంగా మద్దతునిచ్చారు. అన్ని సంఘాల, వర్తక వ్యాపారులు స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించి విజయవంతం చేసారు. ఈ బందును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. సాయంత్రం గ్రామ ప్రజలందరూ అవడం ఎక్స్ రోడ్ వద్ద ప్రాణ త్యాగం చేసిన జవానులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.

# పక్కింటి వ్యక్తిని కొట్టి చంపిన దంపతులు అరెస్ట్..!




న్యూఢిల్లీ మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
గేమింగ్ పార్లర్ నుంచి వస్తున్న శబ్దాలు తమకు ఇబ్బందిగా ఉన్నాయని అన్నందుకు పక్కింటి వ్యక్తిని దంపతులు, వారి మైనర్ కుమారుడు కొట్టిచంపారు. అనంతరం ముగ్గురు పరారయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ లో గత నెల 29న ఈ ఘటన చోటుచేసుకోగా.. నిందితులను తాజాగా పట్టుకున్నారు. ఢిల్లీ పోలీస్ అధికారులు సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు.వివరాల్లోకి వెళ్తే.. ఫైసల్ హుస్సేన్ అనే 54 ఏళ్ల వ్యక్తి ఢిల్లీలోని ద్వారక ఏరియాలో గేమింగ్ పార్లర్ నిర్వహిస్తున్నాడు. దాని నుంచి రోజూ పెద్దగా శబ్దాలు వస్తుండటంతో పక్కింటి వ్యక్తి మౌలానా హసన్, అతడి కుమారుడు అభ్యంతరం వ్యక్తంచేశారు. దాంతో ఆగ్రహానికి లోనైన ఫైసల్ హసన్, అతని భార్య రుక్సానా ఖాటూన్, వారి మైనర్ కుమారుడు.. హుస్సేన్‌పైన, అతడి కుమారుడిపైన దాడికి పాల్పడ్డారు. కర్రలు, ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా కొట్టారు. ముగ్గురూ అపస్మారక స్థితిలోకి వెళ్లగానే నిందితులు పారిపోయారు. అనంతరం స్థానికులు బాధితులను ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ హుస్సేన్ కుమారుడు ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుల కోసం ముమ్మరంగా గాలించారు. చివరికి సాకేత్ ఏరియాలో వారిని అదుపులోకి తీసుకున్నారు.

# గవర్నర్ జిష్టుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

ఆర్టీ కమిషన్ల నియామకం..అందాల పోటీలపై వివరణ



హైదరాబాద్ మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆథిత్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

భారత్ కూల్చివేతపై పాక్ స్పందన



ఇస్లామాబాద్ మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఆపరేషన్ సిందూర్ లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

# ప్రమాదంలో శ్రీశైలం డ్యామ్..! మరమ్మతులు చేస్తారా..?

ఇంతటి ప్రాధాన్యత ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు 2009లో ప్రమాదంలో పడింది. కృష్ణ, తుంగభద్ర నదుల నుంచి వచ్చిన 25 లక్షల క్యూసెక్కుల వరద ఉద్ధృతిని తట్టుకొని నిలబడిన మహోన్నతమైన ప్రాజెక్టు శ్రీశైలం జలాశయం.. ఈ ఏడాది ఆగస్టులోగా మరమ్మతులు చేయకుంటే ముప్పు తప్పదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ హెచ్చరించింది. ఈమేరకు ఈనెల మొదటివారంలో జలవనరుల శాఖకు లేఖ కూడా రాసింది. దీంతో అప్రమత్తమైన ఇరిగేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ అప్రమత్తమై కీలక సమావేశం నిర్వహించారు. 2009లో వచ్చిన వరద ఉధృతిని శ్రీశైలం ప్రాజెక్టు తట్టుకొని నిలబడినా మనుగడ ప్రశ్నర్థకంగా ఉంది.

2009 లో వచ్చిన వరదలతో డ్యామ్ కట్ట దిగువన ప్లంజ్ పూల్ వద్ద ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. శ్రీశైలం ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం 13.5 లక్షల క్యూసెక్కులు. అదనంగా విడుదల చేసినా మరో లక్ష క్యూసెక్కులు పెంచవచ్చు. అయితే, 2009లో వచ్చిన వరద ప్రవాహం కృష్ణ నది నుంచి 15 లక్షల క్యూసెక్కులు, తుంగభద్ర నుంచి 10 లక్షల క్యూసెక్కులు. మొత్తం 25 లక్షల క్యూసెక్కులు వరద ప్రవాహం శ్రీశైలం జలాశయంను తాకింది. ఆ సమయంలో వరదనీరు క్రస్ట్ గేట్లపై నుంచి ప్రవహించింది. శ్రీశైలం డ్యామ్ కట్ట తెగిపోతుందా అనెంతగా వరద వచ్చింది. అప్పుడే శ్రీశైలం జలాశయం ప్రమాదంలో పడింది. 11 ఏళ్ల క్రితం ఏర్పడిన గొయ్యి క్రమంగా పెరుగుతున్నట్టు నిపుణుల అంచనా వేస్తున్నారు. సుమారు 100 మీటర్ల లోతు గొయ్యి ఏర్పడింది. డ్యామ్ 6,8 క్రస్ట్ గేట్ల మధ్య ప్లంజ్ పూల్ లో ఏర్పడిన గొయ్యిపై అనేక నిపుణుల కమిటీలు అధ్యయనం చేసాయి. ఓషియనోగ్రఫీ నిపుణులు, కేంద్ర జలసంఘం నిపుణుల కమిటీ పలుసార్లు అధ్యయనం చేసాయి. సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ పాండ్యన్ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ రెండుసార్లు అధ్యయనం చేసింది. గంగజల్ సాక్షారత యాత్రలో భాగంగా వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలిచే రాజేంద్రసింగ్ కూడా శ్రీశైలం జలాశయాన్ని సందర్శించి డ్యామ్ తీవ్ర ప్రమాదంలో ఉందంటూ హెచ్చరించారు. నీటి అడుగుభాగంలోకి వెళ్లి బాత్ మెట్రిక్ అధ్యయనం కూడా చేశారు. డ్యామ్ కట్టవైపు విస్తరించి కట్టకే ప్రమాదం ఏర్పడితే డ్యామ్ ఉంటుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీశైలం జలాశయం సీడబ్ల్యూసీ బృందం కూడా సందర్శించింది. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనాలు, సిఫార్సులను పరిశీలించి అధికారులతో సమీక్షించింది. సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ పాండ్యన్ ఆధ్వర్యంలో డ్యామ్ భద్రతను పరిశీలించింది. గత నెలలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా శ్రీశైలం. ప్రాజెక్టును అధ్యయనం చేసింది. డ్యామ్ దిగువన నిర్మించిన కాంక్రీట్ సిలిండర్లు కూడా దెబ్బ తిన్నాయని గుర్తించింది. 62 కాంక్రీట్ సిలిండర్లు ఉండగా 12 దెబ్బతిన్నాయి. ఇది డ్యామ్ పునాదులు దెబ్బతినేందుకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. 14 ఏళ్లుగా మరమ్మతులు చేయకుండా కాలయాపన చేయడంతో డ్యామ్ మరింత ప్రమాదంవైపు నెత్తినట్లయింది. తాజాగా శ్రీశైలం జలాశయాన్ని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ సీఈ విజయభాస్కర్ ఆధ్వర్యంలో బృందం కూడా పరిశీలించింది. దీంతో, ఇప్పటికైనా శ్రీశైలం జలాశయం వద్ద మరమ్మతులు చేపడతారా? మరోసారి వాయిదా వేస్తారా? అనేది వేచిచూడాలి.

# కాల్పుల విరమణ వెనక వాణిజ్య బెదరింపులు

-స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్




న్యూఢిల్లీ మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారత్- పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయని, దీనికి తమ యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో వాణిజ్యం నిలిపేస్తానంటూ ఇరుదేశాలకూ స్పష్టం చేశానని.. ఈ క్రమంలో అవి అంగీకారానికి వచ్చాయని మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్యం అనే అస్త్రాన్ని తాను వాడినట్లుగా ఇతరులెవరూ వాడలేదన్నారు. భారత్- పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు మా యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించింది. తద్వారా రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ప్రమాదకర ఘర్షణకు ముగింపు పలికింది. ఇరుదేశాల నాయకత్వం దృఢంగా, శక్తిమంతంగా ఉంది. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్నారు. ఈ విషయంలో మేం చాలా సాయం చేశాం. వాణిజ్యం విషయంలోనూ అండగా ఉన్నాం. 'మీతో (భారత్, పాక్) వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోనున్నాం. ఉద్రిక్తతలకు ముగింపు పలకండి. అలా అయితేనే.. ముందడుగు వేస్తాం. లేకపోతే.. ఎటు-వంటి వాణిజ్యం చేయబోం' అని చెప్పాను. దీంతో ఆ రెండు దేశాలు సానుకూలంగా స్పందించాయని ట్రంప్ తెలిపారు. తాను వాడినట్లు- ఇతరులెవరూ వాణిజ్యాన్ని ఉపయోగించలేదని చెప్పారు. ఇరు దేశాలతో కలిసి కశ్మీర్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అంతకుముందు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన తన తొలి విడత పాలన సమయంలో కూడా కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధపడ్డారు. నాటి పాక్, భారత్ ప్రధానుల వద్ద దీన్ని ప్రస్తావించారు. కానీ, భారత్ నాడు మూడో పక్షం జోక్యాన్ని సున్నితంగా తిరస్కరించింది. దీంతో ట్రంప్ ఈ విషయంలో పెద్దగా వ్యాఖ్యలు చేయలేదు.

# ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



హైదరాబాద్ మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజులు వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీస్తాయని.. పిడుగులతో కూడిన వానపడే అవకాశం ఉందంటూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణశాఖ. అలాగే నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని తెలిపింది. ఇక బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో భారీ ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ హైదరాబాద్ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు- హైదరాబాద్, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదవుతుందని హెచ్చరించింది.

# యూపిఐ సేవల్లో తీవ్ర అంతరాయం

వ్యాపారులు, వినియోగదారుల ఆందోళన




న్యూఢిల్లీ, మే 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
యూపీఐ సేవల్లో సోమవారం మళ్లీ అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా మనీ పంపించుకునేందుకు ప్రయత్నించిన అనేక మంది వినియోగదారులు నిరాశకు గురయ్యారు. ఈ సమస్య వల్ల లావాదేవీలు పూర్తి కాకపోవడంతో పలువురు యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా వారి సమస్య గురించి ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన మీమ్స్, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సర్వీస్ డౌన్-టైమ్‌లను ట్రాక్ చేసే డౌన్‌డి-టె-క్టర్ వెబ్‌సైట్ ప్రకారం, దాదాపు 850 మంది ఈ సమస్య గురించి ప్రస్తావించారు. అంతేకాదు, 62 శాతం మంది డబ్బులు బదిలీ చేయడంలో సమస్యలు ఎదుర్కొనగా, 21 శాతం మంది యాప్‌లు సరిగ్గా పని చేయకపోవడంపై ఫిర్యాదు చేశారు. కేవలం 17 శాతం మంది మాత్రమే చెల్లింపుల సమస్యల గురించి పేర్కొన్నారు. ఈ సమస్య కారణంగా యూపీఐ వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దేశంలో ఆర్థిక లావాదేవీలు ప్రస్తుతం యూపీఐ నుంచి ఎక్కువగా జరుగుతున్నాయి. చిన్న చిన్న దుకాణాల నుంచి పెద్ద షాపింగ్ మాల్స్ వరకు, టీ- స్టాల్స్ నుంచి రెస్టారెంట్ల వరకు అందరూ యూపీఐని వినియోగిస్తున్నారు.

# బిజినెస్

## డేటా లేకుండా 364 రోజుల వ్యాలిడిటీతో.. రిలయన్స్ జియో సరికొత్త ప్లాన్స్..!


## భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు..

### ఒక్కరోజే రూ.16 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద



భారత్-పాకిస్థాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లోకి దూసుకెళ్లాయి. అమెరికా-చైనా ట్రేడ్ టాక్స్ , రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి లాంటి అంతర్జాతీయ అంశాలు మార్కెట్లలో జోష్ పెంచాయి. దాంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఆకాశమే హద్దుగా పైకి ఎగిశాయి.ఇంట్రాడేలో సెన్సెక్స్ 3 వేలకుపైగా పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 25 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలు ఈ స్థాయిని అందుకోవడం ఇదే తొలిసారి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.16 లక్షల కోట్ల మేర పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది. ఇవాళ్టి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 80,803.80 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే దూకుడు కొనసాగించింది. ఇంట్రాడేలో 3 వేల పాయింట్లకు పైగా లాభంతో 82,495.97 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. చివరికి 2975.43 పాయింట్ల లాభంతో 82,429.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 916.70 పాయింట్ల లాభంతో 24,924.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువగా నిలకడగా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా మిగిలిన షేర్లు లాభాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎటర్నల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65 డాలర్లు, బంగారం ఔన్సు 3222 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. అన్ని రంగాల షేర్లు లాభాల్లోనే ముగిశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఏకంగా 6.70 శాతం మేర లాభపడింది.

గత కొద్దిరోజుల కింద ట్రాయ్ అన్ని టెలికాం కంపెనీలను కాలింగ్, ఎస్ఎంఎస్‌తో చౌక రీచార్జ్ ప్లాన్‌ను అందించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ట్రాయ్ ఆదేశాల నేపథ్యంలో కేవలం కాలింగ్, ఎస్ఎంఎస్‌తో రెండు చౌకైన ప్లాన్స్‌ని పరిచయం చేసింది. అ రెండు వాయిస్ ఓన్లీ ప్లాన్స్‌ని జాబితా చేసింది. దాంతో వినియోగదారులు ఒకసారి రీచార్జ్ చేస్తే 365 రోజు దీర్ఘకాలిక వ్యాలిడిటీని పొందనున్నారు. ఈ ప్లాన్ డేటాను ఉపయోగించని యూజర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. జియో ఈ ప్లాన్‌ను కేవలం కాలింగ్, ఎస్ఎంఎస్ ఉపయోగిస్తూ.. డేటా అవసరం లేని యూజర్లను దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చింది. ఈ రెండు ప్లాన్ల విషయానికి వస్తే రూ.458కి 84 రోజుల వ్యాలిడిటీ.. రూ.1958కే 365 రోజులు చెల్లుబాటుతో వస్తుంది. జియో ఈ రెండు ప్లాన్‌లలో వినియోగదారులు చాలా




ప్రయోజనాలుంటాయి.

### 84 రోజుల జియో ప్లాన్

జియో కొత్త రూ.458 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో, వినియోగదారులకు అపరిమిత కాలింగ్, 1000 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. దాంతో పాటు యూజర్లు జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు కూడా ఉచిత యాక్సెస్ పొందుతారు. ఈ ప్లాన్ ప్రత్యేకంగా కాలింగ్, ఎస్ఎంఎస్‌ని ఉపయోగించే వినియోగదారుల కోసం మాత్రమే తీసుకువచ్చింది. ఈ ప్లాన్‌లో భారతదేశం అంతటా ఏ నెట్‌వర్క్‌లోనైనా అపరిమిత కాల్స్, ఉచిత రోమింగ్ సౌకర్యం ఉంటుంది.

### 365 రోజుల ప్లాన్

జియో కొత్త రూ.1958 ప్రీపెయిడ్ ప్లాన్ 365 రోజుల దీర్ఘకాలిక చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు భారతదేశం అంతటా ఏ నెట్‌వర్క్‌లోనైనా అపరిమిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దాంటో పాటు 3600 ఉచిత ఎస్ఎంఎస్‌లు, ఉచిత జాతీయ రోమింగ్ సౌకర్యం ఉంటుంది. అలాగే, ఈ ప్లాన్‌లో జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు ఉచిత యాక్సెస్ లభిస్తుంది. తద్వారా వినియోగదారులు వినోదం సైతం పొందుతారు.

## బంగారం దిగివస్తోంది..!

### -రూ.1800 తగ్గుదల

**న్యూఢిల్లీ**

భౌగోళిక ఆందోళనలు, టారిఫ్ ప్రభావాలతో భారీగా పెరిగిన బంగారం ధర తగ్గుముఖం పడుతోంది. ముఖ్యంగా అమెరికా, చైనా మధ్య నెలకొన్న టారిఫ్ యుద్ధానికి బ్రేక్ పడటానికి తోడు రష్యా, ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సంకేతాలతో సోమవారం పసిడి ధర భారీగా తగ్గింది. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.1800 తగ్గి రూ.96,880గా పలికింది. 22 క్యారెట్ల పసిడిపై రూ.1650 దిగివచ్చి రూ.88,800గా నమోదయ్యింది. కిలో వెండిపై రూ.1100 పతనమై రూ.97,900గా చోటు చేసుకుంది. ఇటీవలి వరకు అంతర్జాతీయ మార్కెట్‌లో




3400 డాలర్ల ఎగువన ట్రేడయిన ఔన్సు బంగారం ధర తాజాగా 3218 డాలర్లకు దిగొచ్చింది. ప్రస్తుత సానుకూల వాతావరణంలో అతి సమీపంలోనే బంగారం ధర మరింత దిగివచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన విరాట్ కోహ్లీ..

### సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్టు

**హైదరాబాద్**

డ్యాషింగ్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నేపథ్యంలో అతను ఇన్‌స్టా అకౌంట్‌లో ఓ భావోద్వేగపూరిత పోస్టును పెట్టాడు. టెస్టు క్రికెట్‌లో దేశం తరపున అరంగేట్రం చేసి 14 ఏళ్లు అవుతున్నట్లు కోహ్లీ తన పోస్టులో తెలిపాడు. టెస్టు ఫార్మాట్ తనకు ఎంతో నేర్పిందని, తనను పరీక్షించిందని, తతను తీర్చిదిద్దిందని, జీవితానికి కావాల్సిన ఎన్నో పాఠాలు నేర్పినట్లు కోహ్లీ పేర్కొన్నాడు. తెలుపు రంగు దుస్తుల్లో ఆడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుందన్నారు. టెస్టు ఫార్మాట్‌ను వీడడం సులువైన అంశం కాదు అని, కానీ సరైన సమయం అని, ఆ ఫార్మాట్ ఎంతో చేశానని, తనకు కూడా ఎంతో కలిసి వచ్చిందన్నారు. ఊహించినదాని కన్నా ఎక్కువే లాభం జరిగిందన్నాడు.కోహ్లీ 123 టెస్టు



మ్యాచ్‌లు ఆడాడు. 68 మ్యాచ్‌లకు అతను కెప్టెన్‌గా చేశాడు. బ్యాటింగ్ సగటు 46.85తో అతను 9230 రన్స్ చేశాడు. జూన్‌లో ఇంగ్లండ్‌తో అయిదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభంకానున్న నేపథ్యంలో కోహ్లీ తన నిర్ణయాన్ని వెల్లడించారు. గత కొన్ని రోజుల నుంచి కోహ్లీ టెస్టు రిటైర్మెంట్‌పై చర్చ జరుగుతోంది. రోహిత్ తరహాలోనే టెస్టు నుంచి తప్పుకునేందుకు కోహ్లీ సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వ్యాపించాయి. అయితే తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని కోహ్లీ.. బీసీసీఐకి చెప్పినట్లు కూడా తెలుస్తోంది. వాస్తవానికి టెస్టు ఫార్మాట్‌లో కోహ్లీ పెద్దగా ఫామ్‌లో లేదు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్ పెర్త్ మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీ కొట్టాడు. సుమారు ఏడాది గ్యాప్ తర్వాత అతను ఆ ఇన్నింగ్స్ ఆడాడు. ఓ దశలో టెస్టుల్లో కోహ్లీ యావరేజ్ టాప్‌గా ఉండేది. టాప్ ఫామ్‌లో ఉన్న సమయంలో కోహ్లీ టెస్టు యావరేజ్ 55.10గా ఉంది. కానీ గత 24 నెలల్లో అతను టెస్టు యావరేజ్ 32.56కు పడిపోయింది. అనుభవం దృష్ట్యా.. ఇంగ్లండ్ టూరుకు అవసరం ఉన్నా.. కోహ్లీ తనంతటే తానే తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. టెస్టుల్లో కోహ్లీ 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు చేశాడు.

## టెస్ట్ కెప్టెన్సీ రేసు నుంచి తప్పుకున్న జస్ప్రీత్ బుమ్రా..!

### ఆ ఇద్దరిలో ఒకరికి కెప్టెన్సీ.. మరొకరు వైస్ కెప్టెన్..!


టెస్టులకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో కొత్త సారథి ఎవరు ? అన్న చర్చ సాగుతున్నది. వచ్చే నెల నుంచి ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా పాల్గొనున్నది. ఈ పర్యటన కోసం బీసీసీఐ ఈ నెలలోనే జట్టును ఎంపిక చేయాల్సి ఉంది. కొత్త కెప్టెన్ ఎవరనే దానిపై ఇప్పటి వరకు ఓ స్పష్టత రాలేదని తెలుస్తున్నది. కెప్టెన్ రేసులో యువ బ్యాట్స్‌మెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్, ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా మధ్య విపరీతమైన పోటీ ఉన్నది. అయితే, టెస్ట్ కెప్టెన్సీ రేసు నుంచి బుమ్రా తప్పుకున్నట్లు ఓ మీడియా నివేదిక తెలిపింది.ఇక కెప్టెన్సీ రేసు గిల్-పంత్ మధ్యనే ఉందని పేర్కొంది. టెస్ట్ కెప్టెన్సీ బుమ్రా పేరు సైతం గట్టిగానే వినిపించింది. కానీ, పనిభారం కారణంగా ఐదు మ్యాచుల సుదీర్ఘ టెస్ట్ సిరీస్‌లోని అన్ని మ్యాచులు ఆడుతానని హామీ ఇవ్వలేనని సెలెక్టర్లకు చెప్పాడని ఓ



స్పోర్ట్స్ వెబ్‌సైట్ తెలిపింది. ఈ పరిస్థితిలో సెలెక్టర్లు సిరీస్ అంతా నిలకడగా రాణించే ఆటగాడికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పింది. బుమ్రా స్వయంగా కెప్టెన్సీ రేసు నుంచి తప్పుకోవడంతో సెలెక్టర్లు ప్రసుతం శుభ్‌మన్ గిల్, పంత్‌లో ఎవరైనా ఒకరిని కెప్టెన్సీకి ఎంపిక చేయాలని భావిస్తున్నారు. ఇద్దరిలో ఎవరో ఒకరు కెప్టెన్ అయినా.. మరొకరిని వైస్ కెప్టెన్‌గా నియమించే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ సిరీస్ కోసం భారత జట్టును ఈ నెల 24లోగా ప్రకటించే అవకాశం ఉంది. రాబోయే ఇంగ్లాండ్ సిరీస్‌కు ముందు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని విరాట్ కోహ్లీ భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (BCCI) కి చెప్పినట్లుగా 'స్పైస్పోర్ట్స్ న్యూస్' పేర్కొంది. అయితే, దీనిపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అదే సమయంలో బీసీసీఐ వర్గాలు ఈ వార్తలను ఖండించనూ లేదు. జూన్‌లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ ప్రారంభానికి ముందే తాను టెస్టుల నుంచి రిటైర్ కావాలని భావిస్తున్నట్లు విరాట్ ఏప్రిల్‌లోనే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో చెప్పినట్లు తెలిసింది.

# స్పోర్ట్స్

## మళ్లీ ప్రాక్టీస్ మొదలుపెట్టిన గుజరాత్ టైటాన్స్..!



భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ అవగాహన నేపథ్యంలో గుజరాత్ టైటాన్స్ జట్టు శిక్షణను ప్రారంభించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పరిస్థితులు ఉద్రిక్తత మారిన నేపథ్యంలో ఐపీఎల్ పరిపాలన టోర్నీని వారం పాయిటు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పరిస్థితులు సద్దుమణుగుతున్న నేపథ్యంలో టోర్నీ పునః ప్రారంభంపై చర్చలు జరిగాయి. ఈ నెల 16న లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం కానున్నంది. ఇక గుజరాత్ జట్టు ఇంకా మూడు మ్యాచులు ఆడాల్సి ఉంది. ఢిల్లీ, ముంబయి, చెన్నైతో కీలక మ్యాచులున్నాయి. ఈ మూడు మ్యాచుల్లోనూ రాణించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలువాలని ఆశిస్తున్నది. గుజరాత్ ఇప్పటి వరకు ఆడిన 11 మ్యాచుల్లో ఎనిమిదింట్లో గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఈ క్రమంలో అదే ఊపుతో మరోసారి చాంపియన్‌గా నిలువాలని భావిస్తుంది.గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ ఆటగాళ్లకు మూడు గంటలకుపైగా జట్టు ప్రాక్టీస్‌లో పాల్గొన్నట్లు తెలిపింది. సస్పెన్షన్ కారణంగా సీజన్‌లో కొన్ని మ్యాచులకు దూరమైన కగిసో రబాడ మళ్లీ జట్టుతో చేరాడు. రూథర్‌ఫోర్డ్, మహమ్మద్ సిరాజ్, కెప్టెన్ గిల్‌తో కలిసి నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్ చేశాడు. ఇదిలా ఉండగా.. ఈ నెల 8న పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ అర్ధాంతరంగా ముగిసిన విషయం తెలిసిందే. అయితే, ఈ మ్యాచ్ స్టేటస్‌ని బీసీసీఐ ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఇరు జట్లకు ఎలాంటి పాయింట్లు కేటాయించలేదు. మ్యాచ్ తిరిగి ప్రారంభమైతే.. మళ్లీ నిర్వహిస్తారా? లేదంటే చెరో పాయింట్‌ను కేటాయిస్తారా? అన్నది తెలియలేదు. టోర్నీని లక్నో సూపర్ జెయింట్స్-రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌తోనే మొదలుపెట్టనున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో రెండు జట్లకు చెరో పాయింట్ ఇచ్చే అవకాశాలున్నాయి. బీసీసీఐ మళ్లీ షెడ్యూల్‌ని సవరించిన సమయంలో ఈ విషయంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.